క్లుప్తంగా

డాక్టరేట్‌కు ఘనసన్మానం



తరిగొప్పుల: జర్నలిజంలో 17 ఏళ్ల పాటు సేవలందించి అతి చిన్న వయస్సులోనే పత్రికను స్థాపించి చేస్తున్న సేవలను గుర్తించిన తరిగొప్పులకు చెందిన బానోతు అనిల్‌కుమార్‌కు మ్యాజిక్ అండ్ ఆర్ట్ యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. మ్యాజిక్ అండ్ ఆర్ట్ యూనివర్సిటీ, మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డు ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని నీలిమ చౌక్, అజస్మ ప్లాజాలో శనివారం ఏర్పాటు చేసిన స్నాతకోత్సవంలో అనిల్ డాక్టరేట్ అవార్డును అందుకున్నాడు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్‌తో కలిసి పదో తరగతి చదువుకున్న 2003–04 బ్యాచ్ విద్యార్థులు సతీష్, విజయ్‌కుమార్, శ్రీనివాస్,బిచ్చ,రవీందర్‌లు అనిల్‌కుమార్‌ను ఆదివారం శాలువాతో సన్మానించారు.

డాక్టర్ నల్లజాన్‌కు..



జనగామ రూరల్: జిల్లా పాస్టర్ అసోసియేషన్ డాక్టర్ నల్లజాన్‌ను ఆదివారం తెలంగాణ రాష్ట్ర బాప్టిస్టు కన్వెషన్ జనరల్ సెక్రటరీ డీజీ జాన్ షిభ సన్మానించారు. గత 45 ఏళ్ల నుంచి క్రీస్తును ఆరాదిస్తూ ఏసుప్రభు సేవ చేస్తున్నారని వారిని కొనియాడారు. పట్టణంలోని దయానిలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తమ సేవలను గుర్తించి సన్మానం చేసినట్లు వారు తెలిపారు. 200 మంది పాల్గొన్నారు.

విద్యుత్ సెక్షన్ ఏర్పాటు చేయాలి

లింగాలఘణపురం: మండలంలోని వడిచర్లలో విద్యుత్ సెక్షన్ ఏర్పాటు చేయాలని ఆదివారం మాజీ సర్పంచ్ కడారి కృష్ణ, పీఏసీఎస్ మాజీ చైర్మన్ దూసరి సోమయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరికి వినతిపత్రం అందజేశారు. మండలంలో ఒకే సెక్షన్ ఉండడంతో విద్యుత్ శాఖలో పరిపాలన పరమైన ఇబ్బందులు ఉన్నాయని వివరించగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు.

ఇందిరకు సముచిత స్థానం కల్పించాలి

చిల్పూరు: కాంగ్రెస్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ సింగపురం ఇందిరకు రాష్ట్ర పార్టీలో సముచిత స్థానం కల్పించాలని మండలంలోని నష్కల్ గ్రామానికి చెందిన పార్టీ నాయకుడు శాగంటి మణి అధిష్టానాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధికారంలో లేకున్నా పదేళ్ల పాటు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ఎవరికి ఇబ్బంది రాకుండా చూసుకున్నారని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉండగా నియోజకవర్గం అభివృద్ధికై ఆ ప్రభుత్వంతో పోరాడిన ఘనత ఇందిరదే అన్నారు.

రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్‌కు సత్కారం



జనగామ: రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎండీ.రియాజ్‌ను డాక్టర్ సెల్ స్టేట్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రాజమౌళి ఆదివారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. అనంతరం ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట నాయకులు మోర్తాల ప్రభాకర్, జాయ మల్లేశం తదితరులు ఉన్నారు.

ఎల్‌ఓసీ అందజేసిన ఎంపీ కడియం కావ్య



రఘునాథపల్లి: మండలంలోని గోవర్ధనగిరికి చెందిన యాట కుమారస్వామి కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాడు. కుమారస్వామి ఇబ్బందులను స్థానిక నాయకులు ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లారు. వారు వెంటనే స్పందించి కుమారస్వామి చికిత్స కోసం సీఎం సహాయ నిధిద్వారా రూ 2.50 లక్షల ఎల్‌ఓసీని మంజూరు చేయించారు. ఈ మేరకు ఎంపీ కావ్య ఆదివారం బాధితుడికి ఎల్‌ఓసీని అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులు ఎంపీ, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు.

జనగామ రూరల్ : ఓబుల్‌కేశవపూర్‌లో..



చిల్పూరు: సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



జనగామ రూరల్ : శామీర్‌పేటలో..



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

జనగామ మండలంలోని ఓబుల్‌కేశవపూర్ ఉన్నత పాఠశాలలో 2010-11 పదోతరగతి బ్యాచ్, అలాగే శామీర్‌పేటలో 2001-02 ప్రాథమిక పాఠశాల, 2004-05 ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. అలాగే స్టేషన్‌ఘన్‌పూర్ మండలం శివునిపల్లిలో 2011-12 పదో తరగతి విద్యార్థులు, చిల్పూరు మండలం నష్కల్ గ్రామంలో 2007-08 పదో తరగతి విద్యార్థులు, బచ్చన్నపేట మండలంలో 1978-80 సంవత్సరం ఇంటర్ విద్యార్థులు, లింగాలఘణపురం మండలం నెల్లుట్లలో 1998-99 పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. స్నేహితులంతా ఒక చోట కలుసుకొని చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకొని ఆనందం వ్యక్తం చేశారు. అప్పుడు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, గురువులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



బచ్చన్నపేట : 44 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై ఇంటర్మీడియట్ విద్యార్థులు, అధ్యాపకులు



లింగాలఘణపురం: పూర్వవిద్యార్థులతో ఉపాధ్యాయులు



స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

ఆషాఢమాస వనభోజనాలు



జనగామ రూరల్: మండలంలోని పెంబర్తిలో పెంబర్తి విశ్వకర్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం గ్రామంలో ఉన్న విశ్వకర్మలు వనభోజనాలకు తరలివెళ్లారు. ప్రతి ఏటా సంప్రదాయం ప్రకారం ఆషాడంతో వనభోజనాలకు వెళ్తున్నామని తెలిపారు. కుటుంబ సమేతంగా పాల్గొని వనదేవతలను పూచించారు. కార్యక్రమంలో కీర్తనా చారి, సోమనర్సింహాచారి, నాగభూషణం, కృష్ణమాచారి, రమేష్, వీరన్న,రాము, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

తరలిన దేశగాని వంశస్తులు



కొడకండ్ల : ఆషాఢమాసం సందర్భంగా మండలకేంద్రంలో గౌడ కులానికి చెందిన దేశగాని వంశస్తులు ఆదివారం వనభోజనాలకు తరలివెళ్లారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ వనభోజనాలకు వెళ్లి గ్రామ దేవతలకు నైవేద్యం, మొక్కులు చెల్లించారు.

ఎట్టకేలకు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

సాక్షి స్పందన

చిల్పూరు: మండలంలోని కృష్ణాజీగూడెంలో ఆరోగ్య ఉపకేంద్రం సమీపంలో ఉన్న కాలిపోయిన సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో ఆదివారం ట్రాన్స్‌కో అధికారులు సిబ్బందితో కొత్తది ఏర్పాటు చేయించారు. ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయి 4 నెలలు అవుతున్నా కొత్తది ఏర్పాటు చేయడంలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఈ సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి దాదాపు 200 ఇళ్లకు విద్యుత్ సరఫరా అయ్యేది. అది కాలిపోయిన నాటి నుంచి ప్రతీ రోజు సాయంత్రం ఇళ్లకు విద్యుత్ సరఫరా నిలిచి పోతుందంటూ వినియోగదారులు ఆరోపించారు. ఈ విషయంపై సాక్షిలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయండి అంటూ కథనం రాగా స్పందించిన అధికారులు ఆదివారం సాయంత్రం కొత్తది ఏర్పాటు చేయించారు.



కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

‘ఎర్రబెల్లి’పై అసత్య ప్రచారాలు మానుకోవాలి



దేవరుప్పుల : పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కొడకండ్ల : పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెళ్తున్న యూత్ నాయకులు

దేవరుప్పుల/కొడకండ్ల : మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుపై కొందరు అసత్య ప్రచారాలు చేస్తున్న తీరును మానుకోవాలని బీఆర్ఎస్ దేవరుప్పుల మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, కొడకండ్ల బీఆర్ఎస్ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేశగాని సతీష్‌గౌడ్, యూత్ నాయకులు పోలీసులను కోరారు. ఆదివారం సాయంత్రం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో రెండు రోజుల నుంచి సోషల్ మీడియాలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు భారత దేశ పౌరసత్వం రద్దు పరుస్తున్నారని,అమెరికా వెళుతున్నారని తప్పుడు వార్తలు సప్టిస్తున్న కాసర్ల రవికుమార్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్‌లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏఎస్సై సదానందంకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లాలు, రాజిరెడ్డి, ప్రశాంత్, శ్రీకాంత్, పరుశరాములు, నరేందర్, మహేష్, మహమ్మద్ యాకుబ్ పాషా, కొండకండ్ల బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు కుంచం హరీష్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు మంగ్యా నాయక్, యూత్ నాయకులు షన్నా, అందె సాయి, రణధీర్, సునీల్ తదితరులు ఉన్నారు.

కడియంను కలిసిన కాంగ్రెస్ నాయకులు

చిల్పూరు: మండలంలోని రాజవరం, కృష్ణాజీగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, ఎస్సీ కాలనీవాసులు ఆదివారం హనుమకొండలో ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సమస్యలతో పాటు రాజవరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో రెండు ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ ఉన్నందున త్వరలో భర్తీ చేయాలని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మారేపల్లి శ్యాంకుమార్‌రెడ్డి, బత్తుల సూర్యనారాయణ, ఎడ్ల కర్నాల యాదగిరి, రాజయ్య, నల్ల ఎల్లయ్య, స్వామి నాయక్ , ఎర్రబెల్లి చేరాలు, ఇసాక్, ఆనందం, అజయ్, వెంకటేశ్వర్లు, కొంరయ్య, ఎర్రబెల్లి కోమళ, శ్రీను, రేణుక తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యే కడియంతో రాజవరం నాయకులు

‘జంగా’ను కలిసిన కాంగ్రెస్ మండల నేతలు

నర్మెట: తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా నియమితులైన జంగా రాఘవరెడ్డిని హనుమకొండలో మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ రాహుల్‌గాంధీని ప్రధానిగా చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ శ్రేణులు ముందడుగు వేయాలని సూచించారు. జంగాను కలిసిన వారిలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ నక్కల గట్టయ్య, సీనియర్ నాయకులు సరాబు మధు, గోపగోని నరేష్ గౌడ్, కన్నెబోయిన రామకృష్ణ, బూస అంజయ్య, ముక్కెర రాజేష్, గొట్టె రాజశేఖర్, సీపీఐ మండల కార్యదర్శి పాతూరి ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...



నర్మెట : రాఘవరెడ్డితో మండల కాంగ్రెస్ నాయకులు

చిల్పూరు : తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన జంగా రాఘవరెడ్డిని ఆదివారం మండలంలోని రాజవరం గ్రామానికి చెందిన ఎంహెచ్‌పీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకుని ఆయన చిత్రపటాన్ని అందజేశారు. కలిసిన వారిలో ఎంహెచ్‌పీఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల మహిపాల్, నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఎడ్ల అనిల్‌కుమార్ ఉన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని తాటికొండకు చెందిన సిరిగిరి వెంకటయ్య, నారబోయిన బాలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా మాజీ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున మొత్తం రూ.10 వేలు ఆర్థికసాయాన్ని అందించారు. ఆయన మాట్లాడుతూ వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు.

పరామర్శ

ఇటీవల అనారోగ్యానికి గురై శస్త్ర చికిత్స చేయించుకున్న జర్నలిస్టును తాటికొండలో అలాగే ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన ముంత కొమురయ్యను మాజీ ఎంపీపీ సుధీర్‌రెడ్డి పరామర్శించారు. బాధితులకు ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున మొత్తం రూ.10వేలు ఆర్థికసాయం అందించారు. ఆయన వెంట నాయకులు మారపాక రాములు, బర్మ రాజయ్య, ఉమ్మగోని రాజు, ఎడమ రమేష్, తాటికొండ రమేష్, మారపాక శ్రీనివాస్, యాదగిరి, కుమార్, రాములు, సంపత్‌కుమార్, మహేందర్, అజయ్, అనిల్, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

చేయూత

డివిజన్ కేంద్రానికి చెందిన కామల్ల యాదగిరి ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఇల్లందుల రాజనారాయణ తనవంతుగా ఆదివారం 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ సందర్భంగా మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన వెంట ఐలయ్య, గుంటి నరేష్, కుమార్, నీల కృష్ణ, అంజయ్య, రాజు, చిరంజీవి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : మండలంలోని గంగాపూర్‌లో ఇటీవల మృతి చెందిన గుండోజు లక్ష్మి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జంగిటి విద్యానాథ్ ఆర్థిక సాయాన్ని అందించారు. ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి రూ.5వేలను అందించారు. ఆయన వెంట నాయకులు క్రాంతికుమార్, ఉమాపతి, నర్సింహులు, శ్రీహరి, గాల్‌రెడ్డి, రాములు, సుదర్శన్, సాంబయ్య, మల్లయ్య, భద్రయ్య, పాల్గొన్నారు. అలాగే మండలంలోని కొన్నెలో మృతి చెందిన ద్యాగరి యాదగిరి అంత్యక్రియలకు ఆ గ్రామవాసి సామాజిక సేవాకర్త కోడూరి శివకుమార్‌గౌడ్ రూ. 5 వేల ఆర్థికసాయాన్ని అందించారు. ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి రూ. 5 వేలను అందించారు. ఆయన వెంట రఘుపతి, యాదగిరి, సత్తయ్య, చెవిటి రామయ్య, తాడిచెట్టు భాస్కర్, గుర్ల మాతయ్య, స్వామి ఉన్నారు.



స్టేషన్‌ఘన్‌పూర్: ఆర్థికసాయం అందిస్తున్న మాజీ వైస్ ఎంపీపీ సుధీర్‌రెడ్డి



బచ్చన్నపేట: ఆర్థికసాయం అందిస్తున్న కోడూరి శివకుమార్‌గౌడ్

బీజేపీ ఆధ్వర్యంలో శ్రమదానం



చెట్లను తొలగిస్తున్న బీజేపీ నాయకులు

జఫర్‌గఢ్: మండలంలోని కూనూర్ నుంచి రఘునాథ్‌పల్లి గ్రామానికి వెళ్లే రహదారిలో ప్రమాదకరంగా ఇరువైపుల పెరిగిన చెట్లను బీజేపీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి ఆదివారం శ్రమదానం ద్వారా తొలగించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు కోరుకొప్పుల నాగేష్‌గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ కూనూర్ నుంచి రఘునాథ్‌పల్లి మీదుగా వెంకటాపూర్ క్రాస్ వరకు ఉన్న రోడ్డు అధ్వాన్నంగా ఉందన్నారు. రోడ్డుకిరువైపుల చెట్లు పెరిగి రహదారి ముసుకపోవడంతో పాటు రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయన్నారు. దీంతో తరుచూ వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పందించి దెబ్బతిన్న రోడ్డుకు మరమ్మతు పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మూల మహేష్, నాయకులు చాపర్తి అశోక్, తీగారపు బుచ్చయ్య, వేముల రాకేష్, భరత్, నాగరాజు, గడ్డం శ్రీకాంత్‌గౌడ్, భరత్, సంతోష్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవతోనే ఆత్మసంతృప్తి

స్టేషన్‌ఘన్‌పూర్: రాజకీయాలు అంటే వ్యాపారం కాదని, ప్రజా సేవయే లక్ష్యంగా రాజకీయాలు చేయాలని, నిస్వార్థంగా చేసే ప్రజాసేవ ఎంతో ఆత్మసంతృప్తిని ఇస్తుందని మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని తాటికొండకు చెందిన సుధీర్‌రెడ్డి, ఆయన సతీమణి, మాజీ సర్పంచ్ చల్లా ఉమ పదవీకాలం ఇటీవల ముగియడంతో ఆదివారం గ్రామంలో సన్మాన సభ నిర్వహించారు. గ్రామస్తులు, యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో చల్లా ఉమా, సుధీర్‌రెడ్డిలను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లలో వైస్ ఎంపీపీ పదవి సంతృప్తిని ఇచ్చిందని, ప్రజలు, అధికారుల సహకారం సంతోషకరమన్నారు. పదవికే కాల పరిమితి ఉంటుందని, ప్రజాసేవకు కాదని, పదవిలో ఉన్నా, లేకున్నా నిత్యం ప్రజా సేవలోనే ఉంటానన్నారు. ప్రజల ఆశీర్వాదంతో ముందుకు సాగుతానని విశ్వాసం వ్యక్తం చేశారు.



మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి – ఉమ దంపతులను సన్మానిస్తున్న గ్రామస్తులు

విద్యార్థినికి చేయూత

మండలంలోని తాటికొండకు చెందిన మామిడి కల్యాణి స్థానిక జెడ్పీఎస్ఎస్‌లో పదో తరగతి చదివి ఉత్తమ ఫలితాలు సాధించడంతో పాటు బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించడంపై వైస్ ఎంపీపీ హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థిని అభినందిస్తూ రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. గ్రామ పెద్దలు, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

లింగాలఘణపురం: మండలంలోని పటేల్‌గూడెం సమీపంలోని గుడిసెవాసుల కాలనీ కాచం కృష్ణమూర్తినగర్‌లో నివసిస్తున్న ప్రజలకు ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ఆ కాలనీలో గుడిసెవాసుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్షాకాల సీజన్ కావడంతో నీరు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు రమేష్, గోపి, శ్రీనివాస్, సుధాకర్, రమేష్, రవి, కలమ్మ, నరసమ్మ, జయ, కనకమ్మ, ఉమ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మోకు కనకారెడ్డి

గ్రామాల్లో పీరీల సందడి

దేవరుప్పుల/కొడకండ్ల/బచ్చన్నపేట: కులమతాల కతీతంగా ఏటా నిర్వహించుకునే పీరీలు ఉత్సవాలను పురస్కరించుకొని దేవరుప్పుల, కొడకండ్ల, బచ్చన్నపేట మండల కేంద్రాలతో పాటు పలు గ్రామాల్లో ఇంటింటా పీరీల ప్రదర్శనతో వెళ్లగా భక్తులు జట్టీలు కట్టీ మొక్కుల చెల్లించుకుంటున్నారు. ఆదివారం దేవరుప్పుల, కామారెడ్డిగూడెం మజీదు ముజావర్లు జలాలీ, ఖలీల్, ఆధ్వర్యంలో పీరీలను ప్రదర్శించారు. గ్రామాల్లో ఊదుపొగను వేస్తూ డప్పు చప్పుళ్లతో పూనకాలు వచ్చిన వారు పీరీలను ఎత్తుకొని తిప్పారు. పీరీల వారసులు రెడ్డిరాజుల ఆగయ్య, అబ్బసాయిలు మల్లేష్ ,రాములు, మోహన్‌రెడ్డి, భిక్షపతి, అంజయ్య పాల్గొన్నారు.



కొడకండ్ల : మొక్కులు చెల్లిస్తున్న భక్తులు

బోనమెత్తిన ఝాన్సీ, యశస్వినిరెడ్డి

పాలకుర్తిటౌన్: తెలంగాణలో వర్షాలు సమృద్ధిగా కురవాలని ఆకాంక్షిస్తూ హైదరాబాద్‌లోని జ్యోతిబాపూలే ప్రజా భవన్‌లో ఆదివారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డిలు బోనమెత్తారు. అమ్మవారికి బోనం, నైవేద్యం సమర్పించి పాలకుర్తి ప్రజలను చల్లగా చూడాలని వేడుకున్నారు.